# మియాపూర్ డివిజన్లో నాలా అభివృద్ధి శ్రీకారం చుట్టిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ

హైదరాబాద్/ మియాపూర్ ,నవంబర్21(వుదయం ప్రతినిధి): మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు చేపట్టబోయే నాల విస్తరణ నిర్మాణ పనులను గౌరవ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడిగాంధీ ఈ సందర్బంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నాల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, ప్రతి వర్షానికి వరద నీరు చుట్టుపక్కల కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని , ఈ నాల విస్తరణ నిర్మాణము పనుల వలన చుట్టుపక్కల కాలనీల ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరునని, రాబోయే వర్షాకాలం లోపు



పనులు పూర్తిచేయాలని PAC చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నాల విస్తరణ పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని,రాబోయే వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని, యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని, పనుల లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని PAC చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.నాల లో పేరుకుపోయిన మట్టిని పూడికతీత ద్వారా వెంటనే తొలగించాలని, నాలా నిర్మాణ వనుల పై పలు సూచనలు,సలహాలు ఇవ్వడం అధికారులకు ఇవ్వడం జరిగినది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని,ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, అదేవిదంగా అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయం తో పని చేసి పనులలో పురోగతి సాధించాలని PAC చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో GHMC అధికారులు DE ఆనంద్ , AE జగదీష్ మరియు కాంట్రాక్టర్ PS రెడ్డి మరియు ప్రతాప్ రెడ్డి ,ఆనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్ష



ముధోల్, నవంబర్21 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రమైన ముధోల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్ష నిర్వహించారు. విజ్ఞాన పరీక్షను మండల అభివృద్ధి అధికారి శివకుమార్ ప్రారంభించారు. మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 28న జిల్లా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్షలు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే



ముధోల్:21నవంబర్(వుదయం ప్రతినిధి) అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువా రం మండల కేంద్రమైన ముధోల్ లోని ముదిరాజ్ సంఘ సభ్యులు నూత నంగా నిర్మించిన భవనాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ము దిరాజ్ సంఘాల అభివృద్ధికి తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానన్నా రు. అనంతరం ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరిపో తన్న, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సపటోల పోతన్న,మోహన్ యాదవ్, బాలు, గడ్డం అనిల్,ముది రాజ్ కుల సంఘ సభ్యులు తదితరులు న్నారు..

## అయ్యప్ప మాల స్వీకరించిన ముధోల్ స్వాములు



ముధోల్:21నవంబర్(వుదయం ప్రతినిధి)నవీపేట్ అయ్యప్ప స్వామి ఆలయం లో గురువారం గురు స్వామి శశాంక్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ము ధోల్ కు చెందిన అయ్యప్ప స్వాములు మాలధారణ స్వీకరించారు.గురు స్వా మి శశాంక్ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వాములకు మాల ధారణ చేశా రు. అయ్యప్ప మాల స్వీకరించిన స్వా ములు 41 రోజుల పాటు నియ మ నిష్ఠలతో దీక్షను చేపట్టనున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం అ య్యప్ప స్వామి నామస్మరణతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేయను న్నారు. దీక్ష చేపట్టిన వారిలో స్వాము లు జీవన్, పండరి, భూమేష్, సాయి కుమార్, సాయినాథ్ ,ప్రసాద్, వినయ్ స్వాములు మాలధారణ చేశారు

## అనాదలైన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత..



వెంకటాపురం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్సి మర్రి గూడెం గ్రామంలో పదేళ్ల క్రితం తల్లి చనిపోగా ఇటీవల కాలంలో తండ్రి కొగిల నాగరాజు అనారోగ్యం తో చనిపోవడం జరిగింది .విషయం తెలుసుకొనిఅనాథలైన పిల్లలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ లను గ్రామ స్తులు అభినందించారు తల్లి తండ్రులను కోల్పోయి అనాథలైన ఈ పిల్లల చదువుల కొరకు, ఆర్దికంగా దాతలు ఆదుకోవాలని, వేడుకుంటున్నారు. నాయకులు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం చేయాలని తల్లి తండ్రులను కోల్పోయి అభాగ్యులయిన పిల్లలను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన అభ్యుదయ సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయండి.

చందా లింగయ్య..

డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో రెండు తెలుగు రాష్ట్రాల సెమినార్....



వెంకటాపురం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): వెంకటాపురం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో సమావేశంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో

చందా లింగయ్య దొర గిరిజన అభ్యుదయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన లిజాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉ త్సవాలనుడిసెంబర్ 26,27,28 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనునట్లు ఆదివాసి సంఘాల జేఏసీ వెంకటాపురం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో విలేఖరు లో సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది.గిరిజన అభ్యదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్య%శీ% ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వేలాది మంది ఉద్యోగాలు పొందారని, అదే విధంగా అటవి హక్కుల చట్టం చట్టం 2006, %భాజుూా% చట్టం ద్వారా ఆదివాసులు లబ్ధి పొందారని ,ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసులు మెరుగైన అభివృద్ధి కోసం తోడ్పాలని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో జరుగు సెమినార్లు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ దొర, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, డివిజన్ నాయకులు మడి నాగ శంకర్, జిల్లా నాయకులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థ మెరుగుపడాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్..



వెంకటాపురం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షనలోముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం లో పేర్కొన్నటువంటి విద్య హక్కును అందరికీ న్యాయమైన విద్యను అందించాలన్నారు.దేశం అభివృద్ధి జరగాలంటే దానికి పునాది పాఠశాల విద్య ,కాలేజీ విద్య,విశ్వ విద్యాలయ విద్య అనేది చారిత్రిక సత్యం. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకు ఇచ్చే ప్రాజెక్టుల పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కలిగిన చదువు చెప్పించడం మీద దృష్టి పెట్టలేకపోతున్నారని మండుపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య లేకపోవడం వల్లనే ప్రైవేటు కాన్వెంట్ స్కూళ్లలో పిల్లలను చదివించుకుంటున్నారని అన్నారు. పేద నిరుపేదలైన ఆదివాసుల పిల్లలు ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఊర్లోని ప్రభుత్వ బడి చదువుకు పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.ఆలుబాక గ్రామపంచాయతీ ముత్తారం, కలిపాక గ్రామంలో మూడు నెలల నుండి టీచర్స్ లేక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు ఆటపాటలతో ఫలక బలపం పట్టాల్సిన వయసులో అడవుల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొంతమంది తరగతి గదుల్లో సమయపాలన పాటించట్లేదని, సమయానికి బడికి రావట్లేదని మండిపడ్డారు. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఎలా వస్తుందని వాపోయారు. కొన్ని ప్రభుత్వ బడి లో పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వట్లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం,

ఐటిడిఎ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా మెరుగైన ప్రభుత్వ బడుల విద్యా వ్యవస్థ కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపి, కుర్సం ముత్తయ్య ,మీడియం పెద్ద ముత్తయ్య, కుంజా సంతోష్ మడకం ప్రసాద్,మీడియం అర్జున్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే వారికే బూతు అధ్యక్షులుగా నియామకం

శేర్లింగంపల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్



హైదరాబాద్,నవంబర్21(వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమైన వ్యక్తులకు సముచిత స్థానం ఉంటుందని షేర్ లింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ అన్నారు. ఈరోజు లింగంపల్లి డివిజన్ మసీదు బండ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా రిటర్నింగ్ అధికారి సుభాష్ చందర్ గారితో కలిసి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో బూత్ అధ్యక్షులు నియామకం ఉంటుందని , వారిని ఎన్నుకునే ప్రక్రియ విధానం గురించి వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేయాలని అరమరికలు లేకుండా లింగంపల్లిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు. మనమందరం సమిష్టిగా పనిచేస్తే శేర్లింగంపల్లిలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయటం పెద్దగా కష్టం కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణిభూషణ్, ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్రావు, బాల్ద అశోక్, వసంత్ కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, కృష్ణ ముదిరాజ్, నర్సింగరావు, భూపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు ..

ప్రతి గ్రామాల్లో జెండాలు ఎగరవేసిన వాడ బలిజ సేవా సంఘం నాయకులు..





వెంకటాపురం ,నవంబర్21(వుదయం ప్రతినిధి):ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని వాడ బలిజ సేవా సంఘం లిరాష్ట్రలి లిఅధ్యక్షులు దర్ర దామోదర్ గారిలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు నాయకులు కలిసికట్టుగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి లితోట మల్లికార్జున రావు గారిలి చేతుల మీదుగా జెండాను ఎగరవేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు వాడ బలిజలఐక్యత వర్ధిల్లాలి జై వాడ బలిజ జై జై వాడబలిజ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాడ బలిజ కులస్తులు లక్షలాది మంది జనాభా నివసిస్తున్నప్పటికీ మా వాడ బలిజ కులస్తులను ఓటు వేయించుకునేందుకు ఉపయోగించుకుంటున్నారు తప్ప గత ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం మా కులస్తులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్టు కూడా గుర్తించట్లేదు ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణనా చేపట్టింది దీని ద్వారానైనా అత్యధిక జనాభా కలిగిన మాకు వాడ బలిజ కులస్తులుగా గుర్తించి జనాభా ప్రాతిపదికన మాకు రావలసిన హక్కులను మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ బీసీ గణన పేరుతో మన దగ్గరికి వచ్చేటువంటి అధికారులకు మేము బీసీఏ వాడబలిజ కులస్తులుగా నివసిస్తున్నాము వృత్తి ఏమిటి అని అడిగినప్పుడు చేపల వేట అని చెప్పవలసిన అవసరం ఉంది ఎందుకంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అనేక పథకాల ద్వారా మత్స్య సంపద పెంపొందించుట కొరకు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వాలు రాయితీల ద్వారా మత్స్యకారులకు అందిస్తున్నారు కనుక ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి రాయితీలను వాడబలిజ కులస్తులు అందిపుచ్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వాడ బలిజ సంఘం జిల్లా ముఖ్య సలహా దారు బద్ది ఆదినారాయణ, సీనియర్ నాయకులు బొల్లె మల్లయ్య, బోగట చిట్టిబాబు, దర్ర సతీష్, ఉపాధ్యక్షులు దర్ర రవి, కోశాధికారి సనుగొండ పోతురాజు, అంగాల రమేష్, దర్ర రవిచంద్రమూర్తి, బద్ది రాంబాబు, డి రాంప్రసాద్, దర్ర సూర్యం, సనుగొండ వెంకటేష్, రానబోయిన రాంప్రసాద్, బొల్లె సారయ్య, గగ్గూరి నాగరాజు, మహేష్, మల్లికార్జున్, టేకుల దామోదర్, బి పవన్, ఎస్ వెంకన్న ,డి కృష్ణార్జున, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షణ నా బాధ్యత - జీవన్ రెడ్డి

**రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ తల్లి లాంటిది**

**మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి..**

**జీవన్ రెడ్డికి చేపలు ప్రధానం చేసిన మత్స్య కారులు..**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21( వుదయం ):హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షించడం నా బాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మత్స్యకారులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకారుల వల, చేపలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ చేప పౌష్టిక ఆహారంగా ఆరోగ్యం చేకూర్చుతుందని పేర్కొన్నారు. చేప నాకు ఇష్టమైన ఆహారం అని, చేపల వృత్తిని ప్రోత్సహించేలా చెరువులు, కుంటల పై చేపలు పట్టే అధికారం ఆ గ్రామ మత్స్యకారుల అధికారం కల్పించినట్లు వెల్లడించారు. చెరువులో నీరు ఉన్నంత కాలం మత్స్యకారుల సహకార సంఘానికి మాత్రమే అధికారం ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు పునరుద్ధరించాలని ఆలోచన తో హైడ్ర తెరపైకి తీసుకువచ్చారన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించడంతోపాటు చెరువులు పునరుద్ధరించడం, చెరువులను రెవెన్యూ అధికారులు సంరక్షించాలని సూచించారు. బఫర్ జోన్లో నిర్మించిన అక్రమ నిర్మాణమే అవుతుందన్నారు. చెరువులు మురికి నీరు నిల్వ చేసేందుకు కాదు. రైతులకు సాగు నీరు అందించేందుకు, మత్స్య కారులకు చేపల వృత్తి ప్రోత్సహించేందుకు అని అన్నారు. మూసి నది పరీవాహక నివాసితులకు పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. మూసి నది పునరుజ్జీవం చేయడంలో చెక్ డ్యాం నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. కుల వృత్తులకు పరిరక్షించుకుంటూ, విద్యా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ తెలిపారు. కుల గణనలో జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అందించవచ్చన్నారు. ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ భారతదేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు. చెరువులు, కుంటలు పై మత్స్యకారులకు ఇందిరా గాంధీ హక్కులు కల్పించిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా మత్స్యకారులతో అనుబంధం ఉందన్నారు. ధర్మ సముద్రం లో చేపలు పెంచేందుకు మత్స్య కారులకు హక్కులు కల్పించినట్లు జీవన్ రెడ్డి గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనప్పుడు జగిత్యాలలో చేపల మార్కెట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. చింతకుంట చెరువులో ఎకరం పన్నెండు గుంటల భూమి ఇచ్చిన అండగా నిలిచినట్లు చెప్పుకున్నారు. దళితులు ఉన్నచోట ప్రభుత్వ భూములు ఉన్న చోట హక్కులు కల్పించినట్లు తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువులు కుంటలు శుద్ధి చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక గంగపుత్ర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం కు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు రంగులు ఆద్ధండి..

**జిల్లా కలెక్టర్ కలిసిన దళిత సంఘాల నాయకులు..**



వెంకటాపురం ,నవంబర్21(వుదయం ప్రతినిధి):ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహంకు , పాత మాదిగ వాడ మూల మలుపులో ప్రభుత్వం చే నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనమునకు రంగులు అద్దుతూ ఈ నెల 26న భారత రాజ్యాంగం అమలు దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ని కోరడం జరిగింది .ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగమాట్లాడుతూ, ఈ దేశానికి దేశ ప్రజలకు రక్షణగా ఉన్నటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అణ గారిన పీడిత వర్గాల మహాజనులపై బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ అంబేద్కర్ భవన్ %డ% విగ్రహ నిర్మాణ సమితి ములుగు జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ. మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చుంచు రవిమాదిగదళిత నాయకులు మట్టేవాడ తిరుపతిమాదిగ, నద్దునూరి రమేష్ మాదిగ జన్ను దేవేందర్ మాదిగ ఓరుగంటి అనిల్ మాదిగ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చార్జింగ్ పెట్టిన బ్యాటరీ బైక్ పేలుడు



జగిత్యాల రూరల్ నవంబర్ 22(వుదయం విలేఖరి: జగిత్యాల రూరల్ మండలంలోని బాలపెల్లి గ్రామంలో చార్జింగ్ పెట్టిన బ్యాటరీతో నడిచే టివిఎస్ ద్విచక్ర వాహనం పేలి ఇంటికి మంటలు అంటుకున్నాయి. వివరాల్లోకి వెళితే బాలపెల్లి గ్రామానికి చెందిన బేతి తిరుపతి రెడ్డి అనే రైతు గత నెల దసరా పండుగ రోజున నూతన బ్యాటరీతో నడిచే టీవీఎస్ ద్విచక్ర వాహనం కొనుగోలు చేశాడు. రోజులాగే గురువారం రోజున ఇంటిముందు చార్జింగ్ పెట్టి పొలంలోకి వెళ్లిన కొద్దిసేపటికే బైక్ పేలి ఇంటికి మంటలు అంటుకున్నాయి. చుట్టూ పక్కల వాళ్ళు ఫైర్ ఇంజన్ సమాచారం అందించి ఫైర్ ఇంజన్ వచ్చే లోపు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే ద్విచక్ర వాహనంలో వున్న డబ్బులు, ఇంటివద్ద ఉన్న మక్కల బస్తాలు, యూరియ బస్తాలు, ఇంటి తలుపులు, ఇంటి మీటర్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ సంఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని తిరుపతి రెడ్డి ని పరామర్శించి ఉన్నత అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులతో మాట్లాడి జరిగిన ఆస్తి నష్టాన్ని తెలపాలని సూచించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభ చూపిన ఆంగ్లో వేదిక్ పాఠశాల విద్యార్థి






ధర్మపురి,నవంబర్ 21 (వుదయం విలేఖరి): జగిత్యాల జిల్లా అథ్లె టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20 న జిల్లా అథ్లెటిక్స్ టోర్నమెంట్ అండ్ సెలక్షన్ ను జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని మినీ స్టేడియంలో నిర్వహిం చగా అథ్లెటిక్స్ పోటీలో ధర్మపురి పట్టణంలోని ఆంగ్లో వేదిక్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి మహ్మద్ రజ్దాన్ అండర్ జూనియర్ విభాగం లో జావలిన్ త్రో లో ప్రతిభ చూపి కాంస్య పత కం కైవసం చేసుకున్నా రు. అండర్ జూనియర్ విభాగంలో ప్రతిభ చూపి కాంస్య పథకాన్ని సాధించిన మహమ్మద్ రజ్దాన్ ను గురువారం పాఠశాల కరస్పాండెంట్ సంఘన భట్ల దినేష్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తోట శంకర్, పాఠశాల డైరెక్టర్లు గట్ల శ్రీనివాస్, సంగనభట్ల సంతోషి, పాఠశాల ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన దొమ్మటి సాంబన్న.



పరకాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో దుబాసి మెట్టయ్య బుధవారం సాయంత్రం అకాల మరణం చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన చిన్ననాటి మిత్రుడు కోడెల రమేష్ తండ్రి బొందయ్య మరియు రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి ఒంటేరు లక్ష్మీ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, అండగా ఉంటానని మాటిచ్చిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వారి వెంట పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్ ,కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్,పంచగిరి జయమ్మ,ఏకు రాజు,ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్,సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్,మాజీ సర్పంచ్ లు బొచ్చు చందర్,ఆముదలపెల్లి మల్లేష్,మహిళా అధ్యక్షురాలు పసుల విజయ,సీనియర్ నాయకులు మడికొండ శ్రీను,గోనాథ్,బొచ్చు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# సవరించిన ఇమినైజేషన్ పై పిపిటి ప్రజెంటేషన్.!



వరంగల్, నవంబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : సవరించిన ఇమినైజేషన్ పై పిపిటి ప్రజెంటేషన్ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో గురువారం రోజున వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సవరించిన సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్ , డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిలువల కోసం ఉపయోగించే ఈ- విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేయడం జరిగినది. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జోత్స్న ,డేవిడ్లు ఈ సవరించిన రోటిని ఇమినైజేషన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు . ఈ కొత్త విధానము త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించినారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్స్న ,డేవిడ్ వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్స్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులు ఏగోలపు జ్యోషిక ,ఏగోలపు కౌశిక్ లకు జాతీయ ఉత్తమ బాల పురస్కార్ అవార్డు - 2024



పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్... కరోన విపత్కర సమయంలో చేసిన సేవాకార్యక్రమాలగాను మరియు పుట్టినరోజు వేడుకలు, డిసెంబర్ 31 వేడుకలు వద్దని చేస్తున్న ఛాలెంజ్ ప్రోగ్రాంలకు గాను చిన్నారులు ఏగోలపు జ్యోషిక , ఏగోలపు కౌశిక్ లకు జాతీయ ఉత్తమ బాల పురస్కార్ అవార్డు - 2024లి మార్క్ష్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు నీరజ గౌనె,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేరిపెల్లి దినేష్ గార్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన బాలల దినోత్సవ ఆవార్డ్స్ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర తొలి అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,పుష్ప చంద్ర శేఖర్ గార్ల చేతుల మీదుగా లిమార్క్ష్ గ్లోబల్ ఫౌండేషన్ వారు ఏగోలపు జ్యోషిక ,ఏగోలపు కౌశిక్ లకు సర్టిఫికేట్ ఇచ్చి ,శాలువాతో ఘనంగా సన్మానించి జాతీయ ఉత్తమ బాల పురస్కారం - 2024 అవార్డును అందజేశారులి . ఈ సందర్భంగా చిన్నారులు జ్యోషిక, కౌశిక్ లు మాట్లాడుతూ కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక మార్క్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేరిపెల్లి దినేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఆర్ఎంపి వైద్యుల వివరాల సేకరణ...

**అర్హతకు మించిన వైద్య సేవలు అందిస్తే చర్యలు తప్పవు...**

**జిల్లా వైద్య అధికారి... వెంకటరమణ**



శంకరపట్నం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీ వైద్యుల వివరాలను జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా వైద్య అధిక వెంకటరమణ అన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు . మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ ను వైద్య సేవలు అడిగి తెలుసుకుని స్టాప్,రిజిస్టర్, మందుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్య సేవలను ప్రభుత్వము కల్పిస్తుందని, ఎలాంటి రోగానికైనా పూర్తి పరీక్షలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తారని. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వము, మహిళల ఆరోగ్యాల కోసం ప్రత్యేకంగా మహిళ హెల్త్ క్యాంపులను ప్రతి గురువారం, శనివారం, ఆయా మండల కేంద్రాల్లోని ప్రాథమిక వైద్య కేంద్రాల్లో నిర్వహించి మహిళల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి వైద్యుల పూర్తి వివరాలను కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సేకరించడం జరుగుతుందని,అర్హతకు మించి ఆర్ఎంపీలు వైద్య సేవలు అందిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవలు నిర్వహించి ప్రజల మందనలు పొందాలని ఆదేశించారు.


ప్రభుత్వ ఉత్తర్వులను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ డిప్యూటీ డి అండ్ హెచ్ ఓ చందు, మండల వైద్యాధికారి గొట్టి శ్రావణ్ కుమార్, సిబ్బంది .తదితరులు ఉన్నారు.

# బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య



యాదాద్రి భువనగిరి / బొమ్మలరామారం : నవంబర్ వుదయం ప్రతినిధి : మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామం నుండి బొమ్మలరామారం వరకు బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం మైలారం కింది తండా లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్, కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ మండలంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు పరిశీలన



శ్రీరాంపూర్ మండల ,నవంబర్21(వుదయం ప్రతినిధి): కేంద్రంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు ఈరోజు పర్యటన చేశారు. తహసీల్దార్ కార్యాలయం, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా ఉండేలా అవసరమైన సూచనలు చేశారు. తదుపరి, వేద పాఠశాలలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పరిశీలించి నిర్వాహకుల అభ్యర్థనలు విన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్, తహసీల్దార్ ఎం.డి. వకీల్, ఏఓ నాగార్జున, డీటీ శంకర్, ఆర్ఐ అజీమ్, పీఏసీఎస్ సీఈఓ పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన

-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
-గద్వాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేట శివాలయం నందు గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య కార్య దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కి తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ముదిరాజ్ సోదరులు లందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారులు అభివృద్ధి చెందాలి వారి కులవృత్తి అయిన చాపల వేటను మత్స్యకారులకు వృత్తిపరమైన వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వము కల్పించాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మత్స్యకారులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం కూడా కృషి చేయాలని సీఎం కి కోరడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురండి ప్రత్యేకంగా వారికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధి కొరకు వారు ఆర్థికంగా బలోపేతం చెంచడం కొరకు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు,టి. శ్రీను, నరహరి గౌడ్ రిజ్వాన్,



నాయకులు గోవిందు సతీష్ వంట భాస్కర్, దౌలన్న లక్ష్మన్న, కురుమన్న, మధు హనుమంతు , ఆంజనేయులు, కొత్త గణేష్ పరశురాముడు, చందు, పాండు, హరి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న అయిజ ప్రాథమిక పాఠశాల

-జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి
-అలంపూర్ నవంబర్ 21(వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో బిజెపి పార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి బృందంతో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ చరిత్ర గల ప్రాథమిక పాఠశాలలో ఎంతోమంది చదువుకొని పెద్ద పెద్ద స్థాయిలో ఉన్నటువంటి ఈ ప్రాథమిక పాఠశాల ఇప్పుడు చాలా శిథిలావస్థలో ఉంది. ఈ ప్రాథమిక పాఠశాలకు 89 సంవత్సరాల చరిత్ర ఉన్నదని అన్నారు. ఇప్పుడు చదువు చెప్పాల్సిన తరగతి గదులు స్టోర్ రూమ్లకు వాడాల్సి వస్తుంది. ఈ పాఠశాలలో తరగతి గదులు వర్షం పడినట్లయితే పెచ్చులూడి అక్కడ ఉన్నటువంటి చిన్న పిల్లలపై పడే ప్రమాదం ఉన్నదని తెలిపారు. కనుక ప్రభుత్వం వెంటనే ప్రాథమిక పాఠశాలను డిస్మాండిల్ చేసి అదే స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించవలసిందిగా భారతీయ జనతాపార్టీ తరఫున కోరుతున్నామని తెలిపారు. లేనియెడల అక్కడ చదువుతున్నటువంటి పిల్లలకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తుందని, భారతీయ జనతాపార్టీ తరఫున హెచ్చరిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎం.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండా జరగాలి

-అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ
-గద్వాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తయిన తర్వాత సర్వే ఫారాలలోని అన్ని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాల్సి ఉంటుందని, వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు ఫీల్డ్ విసిట్ పూర్తిచేసిన వెంటనే, వారి సమక్షంలోనే డేటా ఎంట్రీ ప్రారంభించాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇప్పటికే గుర్తించి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఆపరేటర్లు కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించాలని, ఆ ఫారాలలో ఏం ఉంటే ఆ వివరాలనే నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ వివరాల నమోదును గోప్యంగా ఉంచాలని అన్నారు. మండలాల లాగిన్‌లకు యూజర్ ఐడీలు, పాస్‌వర్డులు అందజేస్తామని అన్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే సాఫ్ట్‌వేర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మండల



స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణలో డేటా ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, సర్వే విజయవంతం కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయత్ రాజ్, మున్సిపాలిటీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపీలకు సమీక్ష సమావేశం...

కోరుట్ల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి) తేదీ 21 11 2024 రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జగిత్యాల జిల్లా స్థాయి



ఆర్ఎంపి పిఎంపీలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ హెచ్చరించారు తప్పుడు వైద్యం అబార్షన్లు ప్రసవాలు కొన్ని రకాల సర్జరీలు చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు అంతేగాకుండా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులను రోగులకు ఇస్తున్నారని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని ఆదేశించారు ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలప్రకారం నడుచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ అయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని క్లినిక్ ఆసుపత్రి నర్సింగ్ హోం,మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొంది ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు సర్కారు సూచనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది ఎన్సిడి టీవీ కేసెస్ గుర్తించడంలో కూడా మీ వంతు సహకారం ఉండాలని తెలిపారు.

ఆర్ఎంపీలు స్వయంగా రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వడం లేదా ఇంజెక్షన్లు చేయడం వంటివి చేయరాదు రోగులకు వైద్య మందుల చీటీని (ప్రిస్క్రిప్షన్) రాయకూడదు రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించరాదు ఇన్-పేషెంట్ వైద్యం చేయకూడదు ల్యాబ్లను నిర్వహించరాదు అబార్షన్లు కాన్పుల వంటి హైరిస్క్ చికిత్సలు చేయరాదు డాక్టర్ మాదిరిగానే చాలామంది నకిలీ డాక్టర్లు మానసిక ఔషధాల ప్రిస్క్రిప్షన్లోనూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తున్నారని తేలింది అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ హెచ్చరించారు ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ పి అర్చన డాక్టర్ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం జిల్లా ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ నూతనంగా నియమింపబడిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కి సన్మానం చేశారు ఈకార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ రాజేశం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ భూమేశ్వర్ హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం...

-దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అందరిలా ముందుకెళ్లాలి...
-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో వచ్చే డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ క్రీడా పోటీలను గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల ప్రాంతంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు



అందరిలా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు సమాజంలో అందరితోపాటూ దివ్యాంగులు సమానమేనని ప్రభుత్వం అందగా ఉంటుందన్నారు తాను రాజకీయాలలోకి రాకముందే రోటరీ క్లబ్ ఆఫీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు తెలిపారు బ్యాటరీ సైకిల్స్ కృత్రిమ కాలు చేతు అవయవాలు అందజేయటం జరిగిందని వివరించారు డబల్ బెడ్ రూం ఇండ్ల లో 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేయటం జరిగిందనీ ఇంకా పొందని దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయించడం జరుగుతుందన్నారు ఈ క్రీడలకు సంబంధించి ముగింపు సంబరాల్లో తన వంతుగా విజేతలకు బహుమతులందజేస్తానన్నారు ఈకార్యక్రమంలో జిల్లా దివ్యంగుల సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్ కౌన్సిలర్ చుక్క నవీన్ ఏస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మి రాం నాయక్ మెప్మా ఎ ఓ శ్రీనివాస్ గౌడ్ డి వై ఎస్ ఓ రవి కుమార్ జిల్కా బాలల సంరక్షణ అధికారి హరీష్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గౌడిసెల గంగాధర్ దివ్యంగా సంఘ నాయకులు లంకదాసరి శ్రీనివాస్ జాన్సన్ సత్యనారాయణ వ్యక్తిత్వ వికాశం నిపుణుడు అజీజ్ శ్రవణ్ బాబా తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన బీర్ పూర్ ఇందిరానగర్ గ్రామ ప్రజలు...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరా నగర్ ను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కృషి తో రాష్టంలోనే తొలి ఎస్సి గ్రామం ఇందిరా నగర్ ను నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నీ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ను కోరగా గ్రామ పంచాయతీ కి స్థలం గుర్తించాలని అవసరమైన నిదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని దళిత బిడ్డలు ఆత్మ గౌరవంతో పరి పాలన చేసుకోవడం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన గ్రామ పంచాయతీ మంజూరు చేశారని రాష్ట్రంలోనే మొదటి ఎస్సి గ్రామ పంచాయతీ ఇందిరా నగర్ అని ఎల్లప్పుడూ అండగా ఉంటా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు బీర్ పూర్ ను మండల కేంద్రం చేసి మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేశామని మరింత అభివృద్ధి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో డాక్టర్ పూదూరు ప్రభాకర్ నారపక సుదర్శన్ పూదూరు రమేష్ నరపక రమేష్ పూదూరు శేఖర్ మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమల రాజ్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సెంటర్ల సుదర్శన...

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) గురువారం రాయికల్ మండలంలోని మహితాపూర్ అంగన్వాడి సెంటర్ ను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంత మంది ఉన్నారు వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ అడగడం జరిగింది రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను వయస్సుకు తగ్గట్టుగా పొడవు బరువు ఉన్నారా అని తెలుసుకున్నారు పిల్లలకు పౌష్టిక ఆహారం బాలామృతం ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి సెంటర్లో గర్భిణీలు బాలింతలు ఎంతమంది ఉన్నారు వారికి సంబంధించిన వివరాలను వారికి పంపిణీ చేసే పౌష్టికహారం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం మహితపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించారు ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు పూల మొక్కలు పెంచాలని సూచించడం జరిగింది ఈకార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆర్డీవో మధు సుధన్ ఈఈ ప్రేమ అబ్దుల్ రహమాన్ ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వడ్ల కొనుగోలు సెంటర్ లో ఘర్షణ...ఇరువర్గాల తోపులాట

-ఆధిపత్యం కోసం పట్టు పట్టిన ఇరు వర్గాలు
-గద్వాల నవంబర్ 21(వుదయం ప్రతినిధి)



వడ్ల కొనుగోలు సెంటర్ లను ఐ కేపీ సెంటర్ ద్వారా రైతుల నుండి వడ్ల కొనుగోలు ప్రభుత్వం నిర్వహిస్తుండగా గద్వాల మండలం బీరెల్లి గ్రామం లో అధికార పార్టీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి వడ్ల కొనుగోలు సెంటర్ లో గొడవకు దిగారు. వడ్ల కొనుగోలు సెంటర్ తమ వర్గానికే ఇవ్వాలని కొనుగోలు సెంటర్ ప్రారంభం కాకుండా ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. గత సంవత్సరం మహిళా సంఘాల వారికే వడ్ల కొనుగోలు సెంటర్ ను ఈ సంవత్సరం కూడా ఇవ్వాలని కొందరు పట్టు పడగా రాజకీయ కారణంగానే బీరెల్లి గ్రామ కొనుగోలు సెంటర్ ను ఈ సంవత్సరం వేరే మహిళా గ్రూప్ లకు ఇచ్చారని గత సంవత్సర మహిళా సంఘాల గ్రూప్ వారు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా గద్వాల నియోజకవర్గం లో అధికార పార్టీ లోని నాయకులు రెండు వర్గాలుగా విడిపోవడంతో గ్రామాలలో కూడా రెండు వర్గాలుగా కార్యకర్తలు, నాయకులు విడిపోయి ఆధిపత్య పోరుతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొంది.

# మానోపాడ్ ప్రాథమిక పాఠశాలలో "రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమము

-అలంపూర్ నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

మానోపాడ్ మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం డాక్టర్. రాఘవేంద్ర, డాక్టర్. సవిత ఆధ్వర్యంలో (ఎమ్ పి పి ఎస్. మానోపాడ్ మెయిన్, ఎమ్ పి యు పి ఎస్. ఉర్దూ )పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రధానంగా విద్యార్థుల ఎత్తు, బరువులు, కంటీ పరీక్షలు,రక్త పరీక్షలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సంబంధ విషయాల గురించి, హ్యాండ్ వాష్, వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించి వారికి వంటలను మంచిగా పరిశుభ్రంగా చక్కగా ఉడికేవిధంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రాఘవేంద్ర,డాక్టర్.సవిత, హెచ్ ఎమ్ లు వెంకటేశ్వర్లు, రుమానా పర్వీన్, ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి ,శ్రీలేఖ, అలియా తబసుమ్, ఏ ఎన్ ఎమ్. సఫియా, మధ్యాహ్న భోజన కార్మికులు దేవమ్మ, గిడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగాఢ సానుభూతి తెలియజేసిన : ఎమ్మెల్యే విజయుడు



-అలంపూర్ నవంబర్ 21(వుదయం ప్రతినిధి)

అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న వెంకట్రారాములు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే అలంపూర్ శాసనసభ్యుడు వెళ్లడం జరిగినది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వన సంరక్షణే మన సంరక్షణ.

**అడవులను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యత.**
**పర్యావరణంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి.**
**పాకాల పరిసర ప్రాంతలలో అట్టహాసంగా విద్యార్థులచే వనదర్శిని కార్యక్రమం.**
**డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా.**





ఖానాపురం నవంబర్ 21 వుదయం ప్రతినిధి,వనాలను సంరక్షించడమే మన సంరక్షణ అని డిప్యూటీ రేంజ్ అధికారిని రీనా విద్యార్థులకు తెలిపారు.ప్రభుత్వ అటవీశాఖ పాఖాల వన్యప్రాణి విభాగం నర్సంపేట రేంజ్ ఆధ్వర్యంలో మండల మండలంలోని అశోక్ నగర్ శివారు పాకాల పరిసర ప్రాంతాలలో మదర్స్ ల్యాండ్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో వనదర్శిని కార్యక్రమాన్ని అటహాసంగా డిప్యూటీ రేంజ్ అధికారిని నిర్వహించారు.వనదర్శిని కార్యక్రమం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పాఖాల అటవీ ప్రాంతంలోని పాఖాల సరస్సు, బట్టర్ ఫ్లై పార్క్, బయో డైయివర్సిటీ పార్క్, అటవీ ప్రాంతాన్ని పాఠశాల విద్యార్థులు కనులారా చూసి ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి డిప్యూటీ రేంజ్ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణంపైన అవగాహన కలిగి ఉండాలని వన సంరక్షణే మన సంరక్షణగా భావించి వనాలను అడవులను కాపాడుకుంటేనే మానవ మనుగడకు అర్థం ఉ ంటుందని తెలుపుతూ, అడవులను వన్య ప్రాణులను జంతువులను కాపాడుకోవాలని తెలుపుతూ, ప్రతీ విద్యార్థి తమ పుట్టినరోజున ఒక మొక్క నాటి నాటిన మొక్కను కాపాడాలని విద్యార్థులకు తెలుపుతూ పర్యావరణంపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, ఫారెస్ట్ బీట్ అధికారులు రమేష్, సునీత, నార్య, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, మదర్స్ ల్యాండ్ పాఠశాల కరెస్పాండంట్ రమేష్, ప్రిన్సిపాల్ నవీత, ఉ పాధ్యాయలు సిబ్బంది సుధాకర్, బాలుకుమార్,మహేందర్, సరిత, పద్మ మరియు విద్యార్థిని విద్యార్థులు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పట్టించుకోని ఎమ్మెల్యే దొంతి.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.**
**ప్రభుత్వం వెంటనే రైతుల వరి ధాన్యం కొనుగోలు చేయాలి.**
**మాజీ ఎంపీపీ వేములపల్లి, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.**



ఖానాపురం నవంబర్ 21 వుదయం ప్రతినిధి.ప్రభుత్వము సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చాలా రోజులు కావస్తున్న నేటి వరకు రైతుల వరి ధాన్యము గింజ కూడా కొనుగోలు చేయకపోవడంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిపై ప్రభుత్వంపై మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ%శీ% ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద కల్లాల వద్ద రోడ్లపై రైతులు వరి ధాన్యం పోసి 20 రోజులు కావస్తున్న నేటి వరకు ఒక్క గింజ వరి ధాన్యము కూడా కొనుగోలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్భాటం కోసమే తప్ప రైతుల వరి ధాన్యం కొనుగోలు చేసిన దాకలలు మండలంలో ఎక్కడ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు బోనస్ పేరుతో కాలయాపన చేస్తూ బోనస్ ఇవ్వలేక బోగస్ మాటలతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వము ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రైతుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకునేది పోయి రైతులను నిండా ముంచే విధంగా రైతుల వరి ధాన్యమును కొనుగోలు చేయకుండా ముఖ్యమంత్రి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు రైతుల పక్షాన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రతి రైతు వరి ధాన్యమును తూర్పాల పోస్తేనే రైతుల వరి ధాన్యమును కొనుగోలు చేస్తామని ప్రభుత్వం మొండికేయడం ఎంతవరకు సభని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల వరి దాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వము కాలయాపన చేయడం రైతులు విసుగు చెంది ప్రైవేటు వ్యాపారస్తులకు అడ్డికి పావుచేరుకు ధాన్యమును అమ్ముకునే పరిస్థితి ప్రభుత్వం రైతులకు కల్పిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజుల నుంచి రైతులు వరి ధాన్యమును కోసి పంట పొలాల వద్ద జాతీయ రహదారులపై ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం పోసి రైతులు ఎదురుచూస్తున్న నేటి వరకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కనీసం ఒక ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాన్ని కూడా సందర్శించకపోవడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. తక్షణమే ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతుల వరి ధాన్యమును ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వ మద్దతు ధరతో బోనస్ తో వరి ధాన్యమును కొనుగోలు చేయకపోతే రైతులతో నాయకులతో కలిసి ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, లావుడ్య రమేష్, వల్లెపు సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫైండ్ల యాదగిరి, నాయకులు వేల్పుల లింగయ్య, తొట్ల వెంకన్న, రెడ్డి నాగార్జున రెడ్డి, మురళి, కర్రె కృష్ణారెడ్డి, గుగులోతు బాలునాయక్, రామ్మూర్తి, పసునూరి వెంకటేశ్వర్లు, గొంది నరసయ్య, మక్క వెంకన్న, మోతిలాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





నవంబర్ 21 భూపాలపల్లి వు దయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. గురువారం రోజున భూపాలపల్లి గ్రామీణ మండలంలోని కమలాపూర్, నాగారం, ఆజంనగర్,నందిగామ, దీక్షకుంట, పంబాపూర్,గొల్లబుద్ధారం, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.ఎం కొత్తపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని కేంద్రాలను ఓపెన్ చేశారు. అనంతరం ఆయా కేంద్రాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులెవరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.
మండలంలోని చికెన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పున: ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నోపాఠశాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం.




నాగర్ కర్నూల్ నవంబర్ 21(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ఈశ్వర్ కాలనీలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యందు ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా నవంబర్ నెలకు గాను గురువారం నాడు సేఫ్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఎం. కళ్యాణ్ యాదవ్ పాల్గొని రోడ్డు భద్రత గురించి మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమ అనంతరం విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి నాగర్ కర్నూల్ పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎ.జీ.ఎం. ఎస్. భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియదర్శన్ మరియు ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# నీలం మధు ముదిరాజ్ కు ఘన స్వాగతం



వెల్దండ నవంబర్ 21 (వుద యం ప్రతినిధి )ముదిరాజ్ మహా సభ రాష్ట్ర నాయకులు నీలం మధు ముది రాజ్ కు గురువారం వెల్దండ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు కొల్లాపూర్ లో నిర్వహించే మత్స్యకారుల దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా ఆయన కొద్దిసేపు మండల కేంద్రంలో ఆగారు అనంతరం అంబేద్కర్ విగ్ర హనికి పూల మాల లు వేసి ఘనంగా నివా ళులర్పించారు. నీలం మధు ముదిరాజ్ ను, ముదిరాజ్ మహా సభ నాయకులు శాలువా పూలమాలలతో ఘనం గా సన్మానించారు నీలం మధు,ముది రాజ్ కులస్తులకు మత్స్య కార ప్రపంచ దినో త్సవ శుభాకాంక్షలు తెలి య జేశారు.ఈ కా ర్యక్ర మంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అ ధ్య క్షులు నూకం వెంకట య్య మండల అధ్య క్షులు మల్లేష్ ముదిరాజ్ మహా సభ సీని య ర్ నాయకులు కాసారపు వెంకట య్య లింగం కృష్ణా ముదిరాజ్ బయ్య మల్ల య్య బాల రా జ్ దేవేందర్ బాలకృష్ణ గోపాల్ శ్రీని వాస్ యాదయ్య గణేష్,కుమార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





(గద్వాల నవంబర్ 21 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేట శివాలయం నందు గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య కార్య దినోత్సవ సందర్భంగా తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై తెలుగు ముదిరాజ్ జెండా ను ఎమ్మెల్యే చేతులకు మీదుగా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కి తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ
తెలుగు ముదిరాజ్ సోదరులు లందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారులు అభివృద్ధి చెందాలి వారి కులవృత్తి అయిన చాపల వేటను మత్స్యకారులకు వృత్తిపరమైన వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వము కల్పించాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మత్స్యకారులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం కూడా కృషి చేయాలని సీఎం కి కోరడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురండి ప్రత్యేకంగా వారికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉ ంటాయని అన్నారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధి కొరకు వారు ఆర్థికంగా బలోపేతం చెంచడం కొరకు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు,టి. శ్రీను, నరహరి గౌడ్ రిజ్వాన్, నాయకులు గోవిందు సతీష్ వంట భాస్కర్, దౌలన్న లక్ష్మన్న, కురుమన్న, మధు హనుమంతు , ఆంజనేయులు, కొత్త గణేష్ పరశురాముడు, చందు, పాండు, హరి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు జిల్లా కార్యవర్గంలో రాజపేట మండల ఉపాధ్యాయులకు చోటు,









యాదాద్రి భువనగిరి/ రాజపేట నవంబర్ 21 వుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా పి. ఆర్. టి. యు. టి. ఎస్. కార్యవర్గం లో రాజపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారని రాజపేట మండల శాఖ అధ్యక్షులు సుబ్బరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు.రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉ పాధ్యాయులైన ఇప్ప సంజీవులు, జక్కుల ప్రభాకర్ లను అసోసియేట్ అధ్యక్షులు గా, దూది వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బట్టికాడి స్వరూప ఉపాధ్యక్షులు గా, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాగుల రవీందర్, పారుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పొట్టబత్తిని రాంప్రసాద్ లను కార్యదర్శులు గా ఎన్నిక అయినట్లు వివరించారు. వీరికి రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు, వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్ , మండలం అధ్యక్షులు సంపతి సుబ్బరాజు ,ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు , మండల, రాష్ట్ర, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం ప్రతినిధి)ఓటు నమోదుకు ఈనెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. %వవ జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంగం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి,2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.